కరువు రైతును ఆదుకుంటాం: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: కరువు రైతును ఆదుకుంటామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పష్టంచేశారు. వేముల మండలం నల్లచెరువు పల్లె గ్రామంలో ఎండిన వేరుశనగ పంటను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనం వేసిన తర్వాత వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. విత్తనం వేసినప్పటి నుంచి దాదాపు 80రోజులు కావస్తున్నా వర్షంలేదన్నారు. ఖరీఫ్ దిశగా చాలా మంది రైతులు వర్షాధారంపై ఆధారపడి వేరుశనగ వేశారన్నారు. అయితే వర్షంలేకపోవడంతో వేరుశనగతో పాటు పత్తిపంటలు నిట్లనిలువునా ఎండిపోవడం హృదయవిదారకరమన్నారు. కరువు పరిస్థితులను అంచనా వేసేందుకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తామన్నారు. ఎండిన పంట వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. నాలుగేళ్ల తర్వాత కరువు పరిస్థితులు నెలకొనడం బాధగా ఉందన్నారు. పంటలు సాగు చేసి నష్టపోయిన ప్రతిరైతును ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దేశాన్ని కాపాడండి రాష్ట్రాన్ని రక్షించండి అంటూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నేతృత్వంలో ఈనెల 17వ తేది విశాఖలో ప్రారంభమైన బస్ జాతర నేడు ఉదయం ప్రొద్దుటూరుకు చేరుకుంటుందని ఉదయం 11గంటలకు స్థానిక పుట్టపర్తి సెంటర్ నందలి ధర్నా చౌక్ నందు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడులు పేర్కొన్నారు. బుధవారం పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి ప్రాజెక్ట్(గండికోట) నుంచి పంట కాలువల నిర్మాణాలు చేపట్టాలని, కడప ఉక్కు పరిశ్రమను స్థాపించాలని ప్రొద్దుటూరులో ఫెర్రోల్ పార్క్ ఏర్పాటుచేయాలని తదితర డిమాండ్లపై బహిరంగ సభ జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు, జి.ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్రలు హాజరౌతారని అన్నారు. జిల్లా అభివృద్ధికై చేపడుతున్న ఈ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజానీకం హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి షరీఫ్, సమితి సభ్యులు రామకృష్ణ, హరి, మచ్చాశ్రీను, చంద్రశేఖర్, చిన్నఓబన్న, ప్రమీళ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - చెన్నూరు : మానవతా సేవా సంస్థ మండల శాఖ ఆధ్వర్యంలో చెన్నూరులో అనాధ శవానికి అంతక్రియలు నిర్వహిం చారు. స్థానిక శ్రీరామ్ నగర్ లో నివాసం ఉంటున్న గోపయ్య (80) వృద్ధాప్యం, అనారోగ్య కారణాలతో మంగళవారం సాయంత్రం మరణిం చారు. మృతుడు కొన్నేళ్లుగా ఆయన కుటుంబానికి కుటుంబ కలహాలతో దూరంగా ఉండటం జరుగుతుంది. దీంతో కుటుంబ సభ్యులు బంధువు లు ఎవరు పట్టించుకోకపోవడంతో స్థానికులు మానవతా సేవా సంస్థ వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. బుధవారం ఉదయం మానవతా సేవా సంస్థ సభ్యులు ఆవుల బసిరెడ్డి, ఆటో బాబుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేరు సాముల మునెయ్య, ఇందిరెడ్డి శివారెడ్డి, సాయి, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి: డాక్టరు కుంచం

విశాలాంధ్ర-పులివెందుల: విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నడూ లేని విధంగా కరెంటు చార్జీలు పెరిగాయన్నారు. జగన్ ప్రభుత్వంలో బిల్లులు ముట్టుకుంటేనే షాక్ కొట్టే పరిస్థితి ఎదురైందన్నారు. యూనిట్ల రేటు కంటే అదనపు చార్జీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో పేదలు, మధ్యతరగతి ప్రజలు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ప్రతిపక్షనేతగా ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని జగన్ అనేక సందర్భాలల్లో హామీనిచ్చారన్నారు. అధికారం చేపట్టిన తర్వాత ఆ హామీలను విస్మరించి, ఇప్పటి వరకు సుమారు ఏడు పర్యాయాలు పెంచారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ మరొకమారు పునరాలోచించుకుని పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని ఆయన కోరారు. లేదంటే రానున్న ఎన్నికల్లో జగన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఢిల్లీ వేదికగా చంద్రబాబు డ్రామాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఢిల్లీ వేదికగా ప్రతిపక్ష నేత చంద్రబాబు డ్రామాలకు తెర తీశారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్య దర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా బాబుకు లేదన్నారు. ఆయన జీవితంలో ఎవరితో ఒకరితో పొత్తు పెట్టుకుంటే తప్ప అధికారంలోకి రాలేరన్నారు. ఎన్నికల ముందు పొత్తులు పెట్టుకోవడం, అధికారం లోకి వచ్చిన తర్వాత వారిని కరివేపాకుల తీసి పారేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకుని తప్పు చేసిన చేశానని చెప్పిన చంద్రబాబు 2014 ఎన్నికల్లో మళ్లీ బీజేపీతో అంటకాగార అన్నారు 2019లో బిజెపిని ఓడించడానికి కాంగ్రెస్తో జత కలిశారన్నారు. ఇప్పుడు ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతుండడంతో మళ్లీ బిజెపికి దగ్గర ఎందుకు ప్రయత్నిస్తున్నా రని ఎద్దేవా చేశారు. ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి 175 కు 175 సీట్లు సాధించి ఘనవిజయం సొంతం చేసుకుంటుందని జోష్యం చెప్పారు.

ఆర్టీపీపీలో భద్రత కరువు

ప్రత్యేక బలగాలు ఉన్నా ఆగని చోరీలు- స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్‌పై విమర్శలు- 18 తులాల బంగారం అపహరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) భద్రతా వైఫల్యం స్పష్టంగా గోచరిస్తున్నప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. తాజాగా గత సోమవారం రాత్రి ఆర్టీపీపీ వీవీ రెడ్డినగర్ కాలనీలోని సి33 క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) ఎం.శ్రీనివాసులు ఇంటిలో 18 తులాల బంగారం అపహరణకు గురికావడంతో కాలనీవాసులు ఉలిక్కిపడ్డారు. తరచూ నివాస గృహాలలో దొంగతనాలు కొనసాగుతుండడంపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో సుమారు రూ.50లక్షల మేర నగదు చోరీకి గురైన ఘటనను మరువకముందే పరిశ్రమ ఉన్నతాధికారి ఇంట్లో తాజాగా 18 తులాల బంగారాన్ని అపహరించుకు వెళ్లడం జరిగింది. దీనికి తోడు ఇటీవల పరిశ్రమలోనే ఓ హత్యాఘటన కూడా చోటుచేసుకుంది. ఇవే కాకుండా పరిశ్రమలోని కేబుల్ వైర్లు, యంత్రాల విడిపరికరాల తుక్కు ఇనుము వంటివి కూడా చోరీకి గురవుతుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆర్టీపీపీ భద్రతపై తీవ్ర చర్చ ఊపందుకుంది. నిజానికి ఏ పరిశ్రమలో కూడా లేని తరహాలో ఆర్టీపీపీకి ఎస్పీఎఫ్ బలగాలతో భద్రతా సౌకర్యం ఉంది. పరిశ్రమలోనే వీవీరెడ్డి నగర్ పేరిట ఉద్యోగులు, కార్మికుల సౌకర్యార్థం గృహ సముదాయాలు (క్వార్టర్స్) ఉన్నాయి. సామాన్య ప్రజలు ఎవరైనా పనిమీద లోనికి వెళ్లాలంటే ప్రధాన ద్వారం వద్ద ఎస్పీఎఫ్ సిబ్బంది, అధికారులు వివిధ యక్ష ప్రశ్నలు సంధిస్తారు. సదరు సందర్శకులు కాలనీలో ఉన్న తమ బంధువుల వివరాలు చెబితే వారికి ఫోన్లు చేసి పలు రకాల వివరాలు ఆరా తీస్తారు. ఇలాంటి పరిస్థితుల మధ్య కాలనీలో నిత్యకృత్యంగా కొనసాగుతున్న దొంగతనాలు ఎలా సాధ్యమవుతున్నాయన్న అంతు చిక్కని రహస్యంగా మిగిలిపోతోంది. ఆర్టీపీపీ ప్రధాన రహదారికి అతి సమీపంలోనే కలమల్ల పోలీసుస్టేషన్ ఉన్నప్పటికీ ఘటన జరిగిన పిదప మాత్రమే వీరి జోక్యం ప్రారంభమవు తుంది. ఆ నేపథ్యంలోనే గత మంగళవారం 18 తులాల బంగారం దోపిడీపై కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్, కలమల్ల ఎస్ఐ సంజీవరెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు. కాలనీలోని ఉద్యోగులు ఎవరైనా తమ ఇళ్లకు తాళం వేసి బయటి ప్రాంతాలకు వెళ్లడం జరిగినప్పుడు మాత్రమే చోరీ ఘటనలు జరుగుతున్నాయి. దీనిని బట్టి పరిశ్రమలో ఇంటి దొంగలు ఉండవచ్చన్న బలమైన అభిప్రాయం ప్రచారం జరుగుతోంది. గతంలో పరిశ్రమకు చెందిన కేబుల్ వైర్లు చోరీ ఘటన బయటికి పొక్కనీయకుండా రాజకీయ నేతల జోక్యంతో తొక్కి పెట్టిన సందర్భాన్ని కూడా పలువురు గుర్తుచేస్తున్నారు. ఈ విషయం ఎస్పీఎఫ్ సిబ్బందికి, అధికారులకు తెలియంది కాదు. అన్నింటికన్నా ముఖ్యమైన అంశం ఏమిటంటే బయటి వ్యక్తులు లోనికి వెళ్లే ఆస్కారం లేనప్పుడు దొంగతనాలు ఎలా జరుగుతున్నాయన్న ప్రశ్న ఉదయిస్తోంది. బయటి వ్యక్తులు ఎలా లోనికి ప్రవేశించగలుగుతున్నారు తిరిగి బయటకు ఎలా వెళుతున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. తొలుత ఈ అంశంపైనే ఎస్పీఎఫ్ ఉన్నతాధికారులు ప్రధానంగా దృష్టి సారిస్తే అటు కాలనీలోను, ఇటు పరిశ్రమలో దోపిడీ ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. మరి ఆ దిశగా ఎస్పీఎఫ్ అధికారులు చర్యలకు ఉపక్రమిస్తారో లేదో వేచిచూడాలి.

వైఎస్ కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటా

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్ కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటాని నూతనంగా నియమించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఊడవగండ్ల శశి కాంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం పులివెందుల పట్టణంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలుసుకుని పుష్పగుచ్ఛంతో సన్మానించారు. అనంతరం శశికాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గెలుపే పరమావధిగా తాను కృషి చేస్తానన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వైసీపీ కేడర్‌ను మరింత పటిష్టపరచేందుకు తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల డైరెక్టరు హోలు గంగాధర్‌రెడ్డి, సైదాపురం సురేష్‌రెడ్డి (చంటి) తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైయస్సార్ పార్టీలో అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఉన్నత పదవులు దక్కుతాయని పవన్ కన్స్ట్రక్షన్స్ ఆమంచి నాగరాజు అన్నారు. మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన ఆర్ వెంకట సుబ్బారెడ్డి(మాసిమబాబు) ను ఆయన నివాసంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లో బోర్డు మెంబర్ గా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం మాసి మా బాబు మీడియాతో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించినటువంటి వైసీపీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాన న్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, రూక అశోక్ రెడ్డి, సుబ్బన్న పాల్గొన్నారు.

ఆంధ్రా క్రీడోత్సవాలను విజయవంతం చేయండి: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పాడా కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల ఎంపీడీఓ, తహశీల్దార్ల, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సచివాలయ కన్వీనర్లకు క్రీడోత్సవాలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15ఏళ్లకు పైబడిన అన్ని వయసుల వారిని క్రీడలలో భాగస్వాములను చేయాలన్నారు. అలాగే క్రీడల నిర్వహణలో సర్పంచు, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీలు అధికారులు అందరూ కలిసికట్టుగా కృషి చేసి సచివాలయాలు, మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిలో పోటీలు ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబరు 2వ తేదీన రాష్ట్ర స్థాయిలో సీఎం జగన్ లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. క్రికెట్, ఖోఖో, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ అంశాలలో టీములు తయారు చేసి సిద్దంగా ఉంచుకోవాలన్నారు. వీటి అన్నిటిపై ఇక్కడ చర్చించిన అంశాలు ఆయా మండలాలల్లో ఎంపీడీఓలు, తహశీల్దార్లు, ఎస్ఐల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించుకుని టీములు సిద్ధంచేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, సీఎంఓ కార్యాలయం తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథ రెడ్డికి ఘన నివాళులర్పించిన మదన్ రెడ్డి



విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లె మండలం రెడ్డెన్నగారిపల్లెకు చెందిన కీర్తిశేషులు కమలాపురం రఘునాథ్ రెడ్డి స్వగృహం నందు పెద్దకర్మ కార్యక్రమానికి విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజంపేట నియోజకవర్గ వైసీపీ యువనేత గాలివీటి విజయ సాగర్ రెడ్డి మదన్ రెడ్డి వీరితో పాటు మండల నాయకుడు యర్రపురెడ్డి ఆరంరెడ్డి, హరి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పంటపొలాల పరిశీలన

విశాలాంధ్ర-పులివెందుల: తొండూరు మండలం మల్లేల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ మోడల్స్‌ను రైతు సాధికార సంస్థ కోఆర్డినేటరు చంద్రశేఖర్, ప్రాజెక్టు మేనేజరు రామకృష్ణంరాజులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వారి పొలాలల్లో పాటిస్తున్న ప్రనకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పొందుతున్న ఆదాయం, ఖర్చుల గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రైతు రరపకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూనే మోడల్స్ కూడా వేసుకుని విత్తనం నాటిన నెల నుంచి ఆదాయం పొందవచ్చన్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తింగూ ఏడాది పొడవుగా ఆదాయాన్ని పొందుతూ భూసారాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ చేయడం వల్ల రైతులకు పంటలు పండించేందుకు పెట్టుబడి తగ్గించుకోవడంతో పాటు ఆదాయాన్ని ఏ విధంగా పొందుతున్నారో ఇప్పుడు ఏటీఎమ్ ఏ గ్రేడ్ మోడల్స్ ద్వారా ఒకే పంట కాకుండా ప్రధాన పంటలో మోడల్స్ చేస్తూ మరింత ఆదాయాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిపిఎమ్ వసంతకుమారి, మోడల్ మేకర్ నూజహత్, మెంటారు విరీష, మండల ఇన్‌చార్జి రమణ, యూనిట్ ఇన్‌చార్జిలు వై విజయ్ కుమార్‌రెడ్డి, సుధీర్‌కుమార్, ఐసిఆర్‌పిలు రమష్, శివశంకర్‌రెడ్డి, నాగ ప్రసాద్‌రెడ్డి, రాజేశ్వరి, గాయత్రి రైతులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడి అభివృద్ధికి రూ.1.25కోట్లు మంజూరు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని రేకులకుంట పంచాయతీలో ఉన్న జడ్.కొత్తపల్లె గ్రామంలో చరిత్ర గల గంగమ్మ ఆలయానికి దేవదాయ శాఖ నిధులతో రూ. 1కోటి 25లక్షలను ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ తన కృషితో నిధులు మంజూరుచేయించారని గ్రామస్థులు మరియు మాజీ మండల అధ్యక్షులు మాలెపాటి సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్.కొత్తపల్లె గ్రామంలో వెలసిఉన్న పురాతన కాలంలో ఉన్న గంగమ్మ గుడికి అభివృద్ధి కోట్ల రూపాయలతో అభివృద్ధి కోసం దేవదాయ శాఖ వారి సహాయసహకారాలతో ఎమ్మెల్సీ సొంత నిధులు కూడ ఆలయానికి అందిస్తూ ఆలయం అభివృద్ధి కొరకు ఎమ్మెల్సీ కుటుంబం కృషి చేయడం అభినందనీయం అని గ్రామ ప్రజల తరపున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని ఆయన తెలిపారు. కొన్ని సంవత్సరాల నుండి ఈ ఆలయ అభివృద్ధికి నోచుకోకపోవడంతో, దూప దీప నైవేద్యాల కొరకు ఎమ్మెల్సీ కుటుంబం వారు కృషి చేస్తున్నారని ఇప్పుడు ఆయన కుటుంబం సహాయ సహకారాలతోనే శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. త్వరలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని ఆయనకు, ఆయన కుటుంబానికి గంగమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు.

అభివృద్ధి పథంలో సహకార బ్యాంకులు

విశాలాంధ్ర-సిద్దవటం : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల వల్ల జిల్లాలోని 13 సహకార బ్యాంకులు, అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని డీసీసీబీ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం ప్రాథమిక సహకార పరపతి సంఘంలో సీఈ గా పనిచేస్తూ మృతి చెందిన రామ్మోహన్ రెడ్డి సతీమణి లక్ష్మీదేవికి రూ. 4, 24, 057 లక్షల చెక్కును, ఉద్యోగ ఉత్తర్వులను ఆమె అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో 30 సంత్సరాల తరువాత బ్యాంకులు, సొసైటీలు లాభాల బాటలో పయనిస్తున్నా యన్నారు. అలాగే హెచ్.ఆర్ పాలసీ కూడా తీసుకురావడం జరిగిందన్నారు. సహకార పరపతి సంఘాల్లో గోడౌన్లను ఏర్పాటు చేసుకునే సదుపాయాన్ని కల్పించామన్నారు. ఈ గోడౌన్ల లో రైతులు పండించే పంటలను నిల్వ చేసుకునే సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. అందులో వచ్చే లాభాల తో సొసైటీలు అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. అలాగే సహకార పరపతి సంఘాలు ఆర్బీకేలతో కూడా లింకేజి చేసుకోవడం జరిగిందన్నారు. సహకా ర సంఘాల్లో రైతులు చెల్లించే పైకానికి తప్పనిసరిగా రశీదులు తీసు కోవాలన్నారు. సిద్దవటం బ్రాంచిలో ఎలాంటి ప్రొసెసింగ్ ఫీజు, అప్లికేషన్ ఫీజులు లేకుండా దాదాపు 200 స్వయం సహాయ సంఘాల గ్రూపులకు 8.3 శాతం వడ్డీతో రుణాలను అందజేయడం జరిగిందన్నారు. సిద్దవటం సొసైటీ కి స్థలం మంజూరైతే ఆ స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కె. రాజేంద్ర కుమార్, సుచిత్ర, జగదీష్ కుమార్ రెడ్డి, ఖాజా పీరాన్, శుకూర్, నరసింహారెడ్డి, బాలిరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

రైతు వాకిట తిష్టవేసిన కరువు రక్కసి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో కరువు చాయలు అలము కున్నాయి. నాలుగేళ్ల తర్వాత రైతులు దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల సాగులో ఉన్న పంటలు నిట్లనిలువునా ఎండుతుండటం హృదయ విదారకరం. కరువు రక్కసి వస్తుందని రైతు కలలో కూడా ఊహించి ఉండడు. ఖరీఫ్‌కు ముందు వచ్చిన పదును వానలు ఆ తర్వాత విత్తు సమయానికి మటుమాయమయ్యాయి. చినుకు జాడలేకపోవడంతో రైతులు అసంతృప్తికి గురవుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం 10శాతం మంది రైతులు మాత్రమే అది కూడా వర్షాధారంపై ఆధారపడి వేరుశనగ పంట వేశారు. వేరుశనగకు ప్రత్యామ్నాయంగా సాగు చేసిన పత్తిపంట కూడా ప్రతికూల పరిస్థితులు తెచ్చిపెట్టింది. పైరు మధ్యస్థితి చేరే సమయానికి ఎరనక్క తెగులు సోకింది. దిగబడి చేతికందే సమయానికి మబ్బులు కూడా కమ్ముకోవడంతో దిగుబడి గణనీయంగా తగ్గింది. అటు వేరుశనగ ఇటు పత్తిపంట వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ ప్రారంభమై 80రోజులు కావస్తున్న భూమిపై పటామని చినుకులేదు. నేలను తడిపివెళ్లిన వానలు రైతులను సంతృప్తిపరచలేదు. దీంతో దాదాపు కరువు వచ్చినట్లుగానే రైతులు భావిస్తున్నారు. వర్షంకోసం నిరీక్షించినా ఫలితంలేదు. ఇప్పుడు వర్షం వచ్చినా కూడా లాభంలేదని రైతులు వెల్లడించారు. వేరుశనగ పంట చివరకి బొందుకు కూడా ఉపయోగపడ లేదని వ్యాఖ్యానిస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు ఉద్యాన పంటలపై కూడా పడే అవకాశం ఉంది. కావున పులివెందుల నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటిం చాలని రైతులు కోరుతున్నారు. అలాగే తదుపరి పంటల సాగుకు ప్రత్యామ్నాయం చూపాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నారు.

అమ్మా నాన్నల ప్రతిరూపం

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుక

కవితలతో ప్రశంసలు పొందుతున్న మహిళా పోలీసు జయంతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వెలకట్టలేని బంధాలను.. వదులు కోలేని అనుబంధాలను..గుర్తు చేసే మధుర బంధమే రక్షాబంధనం అని కవుల చేత శ్లాఘించబడిన రాఖీ పౌర్ణమి విశిష్టతను తెలియజేస్తూ స్థానిక పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి జయంతి వ్రాసిన కవిత సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ అందరిచేత ప్రశంసలు అందుకుంటోంది. అమ్మలో సగమై..నాన్నలో సగమై..ఆకలి వేసినప్పుడు నా ఆకలిని తీర్చే అమ్మవై నేను తప్పటడుగు వేస్తే.. అడుగులు నేర్పే తండ్రివై.. నాకు కన్నీళ్లు వస్తే ఓదార్చే స్నేహితుడవై.. ఎప్పుడూ నన్ను విడిపోని నీడవై..నాకు వెలుగుచూపే జ్యోతివై..నన్ను ఎల్లప్పుడూ దీవించే అమృతమూర్తివై.. అమ్మా.. నాన్నల కంటే మిన్నగా చూసుకుంటున్న ఓ అన్నయ్యా.. నీవే ప్రతి జన్మకూ అన్నయ్యగా ఉండి నా తోడూ నీడై ఉండాలని కోరుకుంటూ అంటూ శ్రీమతి జయంతి వ్రాసిన కవితలో ఎంతో అర్థం దాగి ఉందని, ఇందులో అన్నాచెల్లెళ్ల మధ్య బలీయమైన అనుబంధానికి తార్కాణంగా కవిత నిలిచిందని ఇక్కడి సాహిత్య అభిమానులు పేర్కొంటుండడం గమనార్హం.

నేడు పుష్పగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ

విశాలాంధ్ర - వల్లూరు : పుష్పగిరి మహాక్షేత్రంలో ప్రతి పౌర్ణమికి నిర్వహించే కైలాసగిరి ప్రదక్షిణను నేడు గురువారం నిర్వహిస్తున్నట్లు న్యాయవాది, ఇంటెక్ లైఫ్ మెంబరు సట్టి భారవి ప్రకటించారు. పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతి స్వామివారు ఆశీర్వాదాలతో గురువారం ఉద యం 6గంటలకు ప్రదక్షిణ ఉంటుందన్నారు. వ్యాస పూర్ణిమ, బుద్ధ పౌర్ణిమ కలిసి రావడంతో మరింత విశిష్టత చేకూరిందన్నారు. భక్తులు రావాల్సిన వారు తెల్లవారుజామున 5గంటలకల్లా పుష్పగిరి క్షేత్రానికి చేరుకోవాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం బుద్దాయపల్లె వాసి బసిరెడ్డి వా హన సౌకర్యం కల్పించారు. ఈ వాహనం చెన్నూరు నుంచి పుష్పగిరి క్షేత్రానికి భక్తులను చేరవేస్తుంది. ఈ రాకపోకలను భక్తులు వినియోగించుకోవాలని కోరారు. భక్తుల కోసం ఉదయం అల్పాహారం, దాతలైన చింతకుంట వేణుగోనపాల్‌రెడ్డి, కొమ్మూరు కిరణ్ ఏర్పాటు చేశామన్నారు. ఇవే కాకుండా మజ్జిగ, నీరు అందించేందుకు దాతలు ముందుకు వచ్చారన్నారు. భక్తులు సంప్రదాయ దుస్తులతో హాజరు కావాలని కోరుతున్నామన్నారు. ప్రదక్షిణ సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు మరమ్మతులు కూడా దాతల సహకారంతో చేశామన్నారు. భక్తులు సేద దీరేందుకు చెట్ల కింద దాత చెన్నూరు వాసి హరిప్రసాద్ అరుగులు ఏర్పాటు చేశారు. కాగా గిరి ప్రదక్షిణ ఆదివారం 5న ఉదయం 6గంటల నుంచి 6.30 లోపు చెన్నకేశవస్వామి దేవాలయం, పుష్పగిరి క్షేత్రం వద్దకు చేరుకోవాలని శ్రీ పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేవ విజ్ఞప్తి చేసింది.

10 మంది ఎంపిహెచ్ఏ ఫిమేల్‌లకు పదోన్నతులు

విశాలాంధ్ర-కడప : కడప ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో 10 మంది మల్టి పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపిహెచ్ఏ) లకు కౌన్సెలింగ్ నిర్వహించగా 10 మంది మల్టిపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్స్ (ఎంపిహెచ్ఎస్) ఫిమేల్‌గా 10 మంది పదోన్నతులు పొందారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్ జరిగిందని కార్యాలయ ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బమ్మ బుధవారం విశాలాంధ్రతో మాట్లాడుతూ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సెలింగ్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించారని తెలిపారు. 10 మంది మల్టి పర్పస్ హెల్త్ సూపర్ వైజర్స్ ఫిమేల్‌గా పదోన్నతి పొందారన్నారు. ఈ కౌన్సిలింగ్ రీజనల్ పరిధిలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, నంద్యాల, కర్నూలు జిల్లాల పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్ వనిషా, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కన్నతండ్రి కసాయి తనం

అగస్తలింగాయపల్లెలో కన్న కొడుకు గొంతు కోసి హత్య

విశాలాంధ్ర - కమలాపురం : బుధవారం ఇంటిలో తెల్లవారుజామున ఆదమరిచి నిద్రిస్తున్న కన్న కొడుకును హత్య చేసిన కసాయి తండ్రి సంఘటనతో విషాదఛాయలతో అలుముకుంది. శివశంకర్ రెడ్డి తన కన్న కొడుకైన సోమేశ్వర్ రెడ్డిని హత్య చేసిన వైనం. మృతుని తల్లి సుజాత బంధువులు గ్రామస్తుల సమాచార మేరకు వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అగస్తలింగాయ పల్లెలో శివ శంకర్ రెడ్డి అతని భార్య సుజాత ఇద్దరు కుమారులతో జీవిస్తూ ఉన్నారు. శివ శంకర్ రెడ్డి భారతి సిమెంట్ పరిశ్రమలో డోజర్ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నాడు. అయితే మంగళవారం రాత్రి శివ శంకర్ రెడ్డి భార్యా కుమారులతో డ్యూటీ నుంచి వచ్చిన అనంతరం భోజనం చేసి నిద్రించారు. మంగళవారం రాత్రి కుటుంబంలో ఏమి జరిగిందో ఏమో కానీ శివ శంకర్ రెడ్డి రెండవ కుమారుడైన సోమేష్ రెడ్డి (10)ని కత్తితో దారుణంగా గొంతు కోశాడు. అది గమనించిన తల్లి సుజాత బంధువులు హుటాహుటిన వైద్యశాలకు తరలించే ప్రయత్నం చేస్తుండగా తండ్రి వెంటాడి సోమేశ్వర్ రెడ్డి గొంతుక పీకను చేతితో లాగేశాడు. దీంతో సోమేశ్వర్ రెడ్డి మృతి చెందాడు. విషయం పోలీసులకు తెలియడంతో ఎస్సై చిన్న పెద్దయ్య పోలీసులతో సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులతో గ్రామస్తులతో విచారించి ఆరా తీశారు. అనంతరం కేసు నమోదు చేసుకుని శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని కడప రిమ్స్ కుతరలించారు. అయితే హత్యకు గల కారణాలు ఇంకా పూర్తిగా తెలియ రాలేదు. ఈ విషయమై యస్ఐ చిన్న పెద్దయ్య వివరణ కోరగా భార్యపై ఉన్న అనుమానంతో శివశంకర్ రెడ్డి తన కుమారుడిని హత్య చేశాడని యస్ఐ చిన్న పెద్దయ్య తెలిపారు.

శ్మశానానికి రోడ్డు పనులు ప్రారంభించిన కన్వీనర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని ఓబులవారి పల్లి మండలం గద్దలరేవుపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని ఎస్టీ కాలనీకి సంబంధించిన శ్మశానానికి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఏపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి అధ్వర్యంలో బుధవారం బొమ్మవరం గ్రామ సచివాలయ కన్వీనర్ చమర్తి గిరిజమ్మ రోడ్డు పనులు ప్రారం భించారు. శ్మశానికి రోడ్డు పనులు ప్రారంభించడంతో ఎస్టీకాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

జగన్ పాలనలో ఆర్భాటం తప్ప అభివృద్ధి శూన్యం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఎద్దేవా

విశాలాంధ్ర-బద్వేల్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని రక్షించుకుందాం.. దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో జరుగుతున్న బస్సు యాత్ర బుధవారం బద్వేల్‌కు చేరుకుంది. స్థానిక సిపిఐ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటం తప్ప పేదల అభివృద్ధి శూన్యమని, రాష్ట్ర ఆర్థిక స్థితి దివాలా తీసిందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. బస్సు యాత్ర విశాఖపట్నంలో ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు అనేక ప్రాంతాల్లో ప్రజలతో కలిసి సభలు సమావేశాలు నిర్వహిస్తున్నామని ఎక్కడ చూసినా ప్రభుత్వంపై వ్యతిరేకత తప్ప వైసీపీ నాయకులు చెపుతున్నట్లు జనరంజిక పాలన జరగడం లేదని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వంపై విమర్శ చేస్తే అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులు పెట్టడం తగదని ఆయన హితవు పలికారు. బద్వేల్‌కు వరప్రసాదిని అయిన బ్రహ్మసాగర్ ప్రాజెక్టు నుండి రైతులకు నీటి సరఫరా అందించడం లేదని అస్తవ్యస్తంగా ఎక్కడిపనులు అక్కడ ఆగిపోయి ఉన్నాయని ఆరోపించారు. వైసీపీ నాయకులు ప్రభుత్వం అండతో పేదల ఆస్తులైన భూములు స్థలాలపై తమ ఆధిపత్యాలను చలాయిస్తున్నారని ఇదే కొనసాగితే ఎర్రజెండా తగిన బుద్ధి చెబుతుందని వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ రాష్ట్రంలో ఇసుక మాఫియా పెట్రేగిపోతోందని, గతంలో రూ.1500లు నుంచి రూ.2వేలు ట్రిప్పు ఇసుక ఐదారు వేల రూపాయలకు చేరుకున్నదని విమర్శించారు. కొంతమంది నకిలీ బిల్లులతో ఇసుక అక్రమ రవాణా సాగుతోందని ఇసుకలో వచ్చే డబ్బు తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుతోందని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పోలవరం నిర్మాణం పూర్తయితే ఆంధ్రరాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సాగు, తాగునీటి సమస్య తీరుతుందన్నారు. లిక్కర్ సొమ్ము కూడా తాడేపల్లి ప్యాలెస్‌లో భద్రపరచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇలా అక్రమంగా సంపాదించిన డబ్బులు వచ్చే ఎన్నికల్లో పంచడానికి జగన్ సిద్దమయ్యాడన్నారు. 25 ఎంపీ స్థానాలు ఇస్తే కేంద్రం మెడలు వంచుతానని ప్రగల్బాలు పలికాడని, ఇప్పుడు కేంద్రం ముందు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర హక్కుల సాధనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రశ్నించే వారిని పోలీసులు నోటీసులు ఇచ్చి వేధిస్తున్నారని రాష్ట్రంలో పోలీసు పాలన సాగుతోందని వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపుతారని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కేంద్రంలో మోదీ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని కె.రామకృష్ణ విమర్శించారు. టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ఢిల్లీకి వెళ్లి అక్కడ ప్రధాని మోదీపై ప్రతికూల జల్లులు ఎందుకు కురిపించారో చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. మోదీని ఎందుకు వ్యతిరేకించకూడదో చెప్పాలని, మోదీలో చంద్రబాబుకు కనిపించిన మంచి లక్షణాలు ప్రజలకు వివరించాలన్నారు. ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు, గుజ్జుల ఈశ్వరయ్య. ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. శివారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలు ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్. బషీరున్నిసా, విజయలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వలరాజు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ బస్సు యాత్రకు కాంగ్రెస్ సంఘీభావం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్రాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడు కుందాం అనే నినాదంతో సిపిఐ పార్టీ బస్సు యాత్రకు కడప జిల్లా కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలపడం జరిగింది. బుధవారం సాయంకాలం కడప ఆర్డీవో కార్యాలయం దగ్గర నిర్వహించిన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణని కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పూర్తి మద్దతు బస్సు యాత్రకు ఇవ్వడం జరుగుతుందని తెలపడం జరిగింది. దేశ ప్రజలను బిజెపి నుంచి విముక్తి చేయడానికి సిపిఐ చేపట్టిన బస్సు యాత్ర విజయవంతం చేయాలని ప్రజాసంఘాలకు ప్రతిపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సత్తార్, చీకటి చార్లెస్, కార్మిక విభాగం నాయకులు చేపల పుల్లయ్య, అశోక్ రావు, ఉదయ్ కేశవ కుమార్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్, మహిళా నాయకురాలు గౌరీ, మాజీ డిసిటివో ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

10కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని నగరిగుట్టకు చెందిన శివ, వీరయ్య, రమణ, శీను, ఓబులపతి, పురషోత్తం, రామాంజి, ప్రేమ్‌కుమార్‌తో మరికొన్ని కుటుంబాలు బుధవారం కాంగ్రెస్‌పార్టీలో చేరాయి. స్వచ్ఛందంగా పార్టీలో చేరిర వీరందరిని ఆ పార్టీ ఇన్‌చార్జి వి శ్రీనివాసరెడ్డి సాదరస్వాగతంలో ఆహ్వానించారు. పులివెందుల నియోజక వర్గంలో మునుపటి వలే కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తామని శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపాల్‌రెడ్డి, మహేంద్ర తదతరులు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో బుధవారం బుద్ద పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో సిస్టర్ రాధికా, 22వ వార్డు కౌన్సిలర్ లక్ష్మిభార్గవిలు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి రాఖీ కట్టి సోదరీసోదర భావాలను చాటారు. అన్నా చెల్లెళ్ల అనురాగానికి అనుబంధానికి రాఖీ పండగ ప్రతీక అని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు.

క్రీడాపోటీలల్లో మహిళల ప్రతిభ

విశాలాంధ్ర-వేంపల్లె: వేముల మండలం వేల్పుల సచివాలయ భవన సముదాయ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన వివిధ క్రీడలల్లో వేంపల్లెకు చెందిన మహిళలు ప్రతిభ చాటారు. ఈ ప్రతిభ ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, క్రీడల ఇన్‌చార్జి పీడీ రాజశేఖర్‌ల కృషి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మహిళా భాగంలో క్యారమ్స్‌లో గౌరి, హిమబిందు మొదటి స్థానం అలాగే టెన్నీకాయిట్‌లో హిమబిందు, రుచితలకు మొదటి స్థానం, అదే విధంగా కబడ్డీలో ద్వితీయ స్థానం, వందమీటర్ల పరుగు పందెంలో చంద్రమౌనికలకు ద్వితీయ స్థానం, స్కిప్పింగ్‌లో రుచితకు మొదటిస్థానం, హిమబిందుకు తృతీయస్థానం లభించింది. అలాగే పురుషుల విభాగంలో క్రికెట్, కబడ్డీ పోటీలల్లో విన్నర్స్‌గా, వాలీబాల్ రన్నర్స్‌గా, వందమీటర్ల పరుగుపందెంలో శివశంకర్ మొదటిస్థానం, ద్వితీయస్థానం గంగాధర్‌లు దక్కించుకున్నారు. క్రీడాపోటీలల్లో వేంపల్లె ప్రథమస్థానం సాధించడం పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తంచేశారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుడిపాడు- ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ మధ్యలో బుధవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ శ్రీనివాసవర్మ తెలిపారు. మృతుడు టీషర్టు ధరించి గుండుతో ఉన్నాడని వయస్సు సుమారు 35-40 ఏళ్ల మధ్యలో ఉంటుందని ఆయన వివరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుడికి సంబందించిన వివరాలు తెలిస్తే 9440900811, 9440627398 రైల్వే ఎస్ఐ, సీఐకు తెలియజేయాలని ఆయన కోరారు.

'కలియుగం పట్టణంలో ' సినిమా చిత్రీకరణ పూర్తి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నాని మూవీ వర్క్స్ అధ్వర్యంలో విశ్వ కార్తిక్, ఆయుషి పటేల్ నటీ నటులు జంటగా నటిస్తున్న కలియుగం పట్టణంలో సినిమా షూటింగ్ నేటితో సగ భాగం పూర్తి అయ్యిందని సినిమా నిర్మాత, కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) తెలిపారు. ఈ సందర్భంగా నేడు కడప నగరంలోని రాజీవ్ పార్క్ లో కొన్ని సన్నివేశాలను తెరకెక్కించిన సందర్భవా వారు మాట్లాతూ నేటితో సగం సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యిందని నవంబర్ నెలలో సినిమాను ప్రేక్షకులకు విడుదల చేస్తామని తెలుపుతూ, సినిమా యొక్క సారాంశం తల్లి ప్రేమ, అనురాగాలు లేని ఒక కొడుకు యొక్క జీవితం ఎలా ఉంటుందో ఈ సినిమా యొక్క సారాంశం అని తెలియజేస్తూ, మంచి కుటుంబ సమేత కథా చిత్రమని, సినీ పరిశ్రమలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న పాడింగ్ అక్టర్స్ లను ఈ సినిమాలోఉన్నారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సినిమా కథ స్క్రీన్ ప్లే, దర్శకత్వం రమాకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ చరణ్ మాధవనేని, స్వరాలు సమకూర్చిన వారు చంద్ర బోస్, భాస్కర భట్ల, ఎడిటర్ గ్యారీ, చిత్రం మేనేజర్ రవి,కళాశాల అడ్మి నిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రామ్ ప్రకాష్ రెడ్డి, సినిమా కార్య నిర్వాహక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వంటగ్యాస్ సిలెండరు ధర తగ్గింపు ఎన్నికల స్టంటే: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వంట గ్యాస్ సిలెండరు ధర రూ.200లు తగ్గింపు కేవలం ఎన్నికల స్టంటే నని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తాత్కాలికమేనన్నారు. ఎన్నికలు ముగియగానే మళ్లీ సిలెండరు ధరలు పెంచుతారన్నారు. ఇందుకు బిజెపి ప్రభుత్వం పెంచమని ఎక్కడా గ్యారంటీ కూడా ఇవ్వలేదన్నారు. త్వరలో రాజస్థాన్, చత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. బిజెపి అధికారం చేపట్టి సుమారు 9ఏళ్లుదాకా కావస్తోందన్నారు. గ్యాస్ ధరల విషయం ఏ ఒక్కరోజు కూడా ఆలోచింపలేదన్నారు. ఇప్పుడు పైన తెలిపిన రాష్ట్రాల ఎన్నికల అనంతరం ఆంధ్రప్రదేశ్ మరికొన్ని రాష్ట్రాల ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఎన్నికలు ముగియ గానే వెంటనే గ్యాస్ సిలెండరు ధరలు పెంచుతారన్నారు. గ్యాస్ ధరలు తగ్గించామని కేవలం సానుబూతి పొందేందుకు బిజెపి వేసిన పాచికల్లో ఇదో భాగమన్నారు. మోదీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రూ.410కే గ్యాస్ సిలెండరు సరఫరాచేయాలని సవాల్ విసిరారు. ఆ మేరకు కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, సుబ్రమణ్యం, నరసింహారెడ్డి, రాఘవయ్య, రవి, శివారెడ్డి, శివ, బద్రి, బాలం సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు నేటితో 200 రోజులు పూర్తి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నారా లోకేష్ యువగళం పాదయాత్ర పాద యాత్ర నేటికీ 200 రోజులు పూర్తయిందని నారా లోకేష్ యువగళం పాదయాత్రను లక్షలాది మంది ప్రజలు లోకేష్ పాదయాత్రకు మంగళ హారతులు పడుతూ బ్రహ్మరథం పలుకుతున్నారని ప్రజల నుండి రాష్ట్ర చరిత్రలో ఏ నాయకునికి ఇంత ప్రజాదరణ లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నబికోటి శ్రీనివాసులతో ఆమూరి బాలదాసు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారా లోకేష్ అసమర్థుడు చేతగాడు పప్పు గాడని వ్యక్తిగత జీవితంపై వైసిపి మాజీ మంత్రులు పేర్నినాని, కొడాలి నాని, ప్రస్తుత మంత్రి ఆర్కే రోజాలు మూర్ఖత్వం అజ్ఞానంతో మాట్లాడారని లోకేష్ యువగళం పాదయాత్రలో నేటికీ 70 లక్షల మంది ప్రజలు లోకేష్ నాయకత్వాన్ని సమర్థిస్తూ ఆయనకు బ్రహ్మరథం పలకడం రాష్ట్ర చరిత్రలో ఏ నాయకునికి లేదని తెలిపారు. లోకేష్ పాదయాత్రలో ప్రజాదరణను చూసి వైసీపీకి వణుకు పుడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నబికోట శ్రీనివాసులు, క్రిష్టియన్ సెల్ అధికార ప్రతినిధి వరప్రసాద్, 46వ డివిజన్ ఇంచార్జి భరత్ కుమార్, 39 డివిజన్ ఇంచార్జ్ ఆరిఫ్ పాల్గొన్నారు.

భవిష్యత్‌కు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడు లో ప్రకటించిన మేనిఫెస్టో ప్రధాని అంశాలైన ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా నెలకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు. తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి 18000. నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు సంవత్సరానికి మూడు సిలిండర్లు మొదలగు హామీలను నెరవేర్చటకు ప్రజల్లో నమ్మకం కల్పించేందుకు ముందస్తులో భాగంగా బాండ్ల రూపంలో భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం సెప్టెంబర్ నెల 1వ తేదీన 45 రోజులు వరకు కడప గడపకు కార్యక్రమం నిర్వహించాలని పార్టీ నాయకులకు తెలుపుతూ టిడిపి జిల్లా కార్యాలయంలో కడప అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి విఎస్ అమీర్ బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మే నెలలో రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడు మినీ ఎన్నికల మేనిఫెస్టో అమలు భవిష్యత్తు గ్యారెంటీ విధానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా కృషి చేయాలని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని రాష్ట్ర ప్రజలు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యకర్తకు న్యాయం కల్పించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని వైయస్సార్ ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అందుకు నిదర్శనం నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని అన్నారు. అనంతరం భవిష్యత్తు గ్యారెంటనే కార్యక్రమం చంద్రబాబు నాయుడు సంతకంతో కూడిన బాండ్లను రాష్ట్ర నిర్వాహ కార్యదర్శి హరిప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, నబికోటి శ్రీనివాసులు, వరప్రసాద్, బలిజ సంఘం నాయకులు నాగరాజు, వెంకటసుబ్బారెడ్డి, డివిజన్ ఇంచార్జిల్లు భరత్ కుమార్, కొండసుబ్బయ్య, జనార్దన్ రెడ్డి, ఆరిఫ్, స్వర్ణలత, నిర్మల దస్తగిరి, చెన్నయ్య, నక్కల శివరాం, బండి జయశేఖర్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, కిరణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్. ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియామకమైన ఆర్. వెంకట సుబ్బారెడ్డి (మాసీమ బాబు) సిద్దవటం యానాదయ్యలను కువైట్ ఎన్ఆర్ఐ లు ఘనంగా సన్మానించారు. స్థానిక నూరే జహా కళ్యాణ మంటపంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియామకమైన శుభ సందర్భంగా గల్ఫ్ ప్రవాసాంధ్రుల తరపున ఆర్. వెంకట సుబ్బారెడ్డి (మాసీమ బాబు)కి, సిద్దవటం యానాదయ్యలను గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, కువైట్ రెడ్డీస్ వెల్ఫేర్ సంఘం సలహాదారులు గజ్జల నరసారెడ్డి, కడప ఎన్ఆర్ఐ గ్రూప్ సభ్యులు షేక్ అన్సార్, బాబు భాయ్, షేక్ గయాజ్, షేక్ ఉస్మాన్ ఎర్రు మల్లికార్జున రెడ్డి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇలియాస్, నరసారెడ్డి మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో పని చేసిన ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు వైసీపీలో తప్పకుండా సముచితస్థానం దొరుకుతుందనే దానికి నిదర్శనం మాసీమ బాబు, యానాదయ్యలు అని భవిష్యత్తులో వారు రాజకీయాల్లో ఉన్నత శిఖరాలు అధిష్టించాలని మనసారా ప్రార్థించారు. అనంతరం మాసీమబాబు, యానాదయ్యలు మాట్లాడుతూ మా పై నమ్మకంతో మహోన్నతమైన ఈ అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలాన్, యం. హనుమంతు, రాజాసాబ్, అబ్దుల్ రౌఫ్ , ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఆరోగ్య సేవలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చెన్నూరు : అందరికీ అందుబాటులో ఆరోగ్య సేవలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పాలన సాగుతుందని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శివాలపల్లెలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ విలేజ్ క్లినిక్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలను సాగిస్తున్నారు అన్నారు. ప్రజా ఆరోగ్యానికి కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తూ ప్రతి సచివాలయ పరిధిలో విలేజ్ క్లినిక్లు ఏర్పాటుచేసి సదుపాయం కల్పించడం హర్షించదగ్గవే విషయమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యంపై దృష్టి సారించలేదని ఆయన తెలిపారు. చిన్నపాటి వ్యాధులకు పట్టణాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేయడం నిరుపేద కుటుంబాలకు భారంగా మారింది అన్నారు. అన్ని వర్గాల వారికి వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే వైయస్సార్ విలేజ్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ నాగరాజు, పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఉప మండల అధ్యక్షుడు ఆర్ ఎస్ రెడ్డి (చిన్న), మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్మూర్తి, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, చిన్న కొండారెడ్డి, పెద్ద పుల్లయ్య , రామ సుబ్బారెడ్డి రఘు రామిరెడ్డి, ఎర్రసాని మోహన్ రెడ్డి, నీలం వెంకటసుబ్బారెడ్డి, బీసీ యువ నాయకులు నిత్య పూజయ్య, అబ్దుల్ రబ్, అన్వర్, ఎంపీడీవో సురేష్ బాబు, ఏఈలు మురళీకృష్ణ, మినీల్, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా డీసీసీ బ్యాంకులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల కేంద్రంలోని ఒంటిమిట్ట, చెర్లోపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం బ్యాంకు నందు రైతులకు బంగారంపై రుణాలు ఇచ్చేందుకు రైతులకు డీసీసీబ్యాంకు ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, చెర్లోపల్లె, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ప్రభాకర్ రాజు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రైతులకు బంగారుపై రుణాలు ఇచ్చేందుకు చర్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సిద్ధంగా ఉందని చైర్‌పర్సన్ ఆఫ్ కాఫ్ డిసిసి బ్యాంక్ చైర్మన్ మల్లెల ఝాన్సీరాణి అన్నారు. బుధవారం స్థానిక ఒంటిమిట్ట మెయిన్ బజార్లో ఉన్న చర్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు బంగారంపై రుణాలు ఇచ్చేందుకు నూతనంగా బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో భూములపైనే రుణాలు ఇచ్చేవారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు మేలు చేయాలన్న సంకల్పంతో సహకార సంఘా లలో బంగారు పై రుణాలు ఇచ్చి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని సూచిం చారన్నారు. మండలంలోని సాలాబాదు గ్రామానికి చెందిన పోలీ యశోదమ్మ అనే మహిళ రైతుకు బంగారం తాకట్టు పెట్టుకుని లక్ష ఇరవై వేలు ప్రారంభోత్సవానికి సూచికగా లాంఛనంగా రుణం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ సీఈవో కె రాజేంద్ర కుమార్ , చెర్లోపల్లి సాధికార చైర్మన్ ఎన్ ప్రభాకర్ రాజు, గిడ్డంగుల శాఖ స్టేట్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ ఇరగమ్ రెడ్డి సుబ్బారెడ్డి, వాసుదేవరెడ్డి, రాజశేఖర్, ఆంజనేయులు మనోజ్, వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన అత్యవసర సమావేశం కౌన్సిల్ సమావేశ భవణం నందు జరిగింది. ఈ సమావేశంలో 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడు తూ కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేసిన అనంతరం బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంలో ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలన్నారు. దీని మూలంగా కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. తన వార్డులో యర్రమునిరెడ్డి స్టాచు ఏర్పాటులో కాలనీకే మంచి కళ వచ్చిందని, దీనిని ఏర్పాటుచేసిన యర్రమునిరెడ్డి కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. 33వ వార్డు కౌన్సిలర్ శివజ్యోతి మాట్లాడుతూ తన వార్డులో పనులు చేపట్టడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వార్డులో కాలువలపై ఏర్పాటుచేసిన కల్వర్టుకు షిల్టు తీసుకునేందుకు కల్వర్టుకు రంధ్రాలు వేశారని, దానిపై గ్రిల్ త్వరగా ఏర్పాటుచేయాలని సభలో సూచించారు. వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ జనరల్ నిధుల నుండి వార్డులలో అత్యవసరమైన పనులు ఏర్పాటుకు కౌన్సిలర్లతో మీటింగ్ ఏర్పాటుచేసి ఆయా పనులను చేపట్టేందుకు చొరవ తీసుకుంటామని తెలిపారు. అనంతరం అజెండాలోని అంశాలన్నింటిని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఓట్లు నమోదు కార్యక్రమంలో డెత్‌లు పరిశీలించండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలో ఉన్న ప్రతి సచివాలయం పరిధిలో గ్రామాల వారీగా ఇంటింటికి వెళ్లి బీఎల్ఓలు ఓటర్ లిస్టులో భాగంగా ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి మరణాలు, డబుల్‌ఎంట్రీ నమోదు అయిన పరిశీలనను క్షున్నంగా పరిశీలించాలని మైదుకూరు నియోజికవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) నరసింహులు బుధవారం మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఎల్ఓలతో సమావేశాన్ని తహసీల్దార్‌తో కలిసి సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావే శాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామాల వారీగా ప్రతి పంచాయతీలోని ఓటర్లు నమోదు కార్యక్రమంలో భాగంగా మరణాలు, డబుల్‌ఎంట్రీలపై క్షున్నంగా పరిశీలన కార్యక్రమం చేపట్టి వాటిని నమోదుచేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. నియోజికవర్గ స్థాయిలో దొంగ ఓట్లను పరిశీలన చేసి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకు వెల్తామని వారు తెలిపారు. అందులో భాగంగానే 14సచివాలయంలో ఉన్న బీఎల్ఓలతో సమావేశాన్ని ఏర్పాటుచేశామన్నారు. ఇచ్చిన గడువులోపల పూర్తి చేసి కొత్త ఓట్లను ఎవరైన నమోదు చేసుకొనే వారు బీఎల్ఓల దగ్గర నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి రైతు ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-కడప : బుధవారం కడప మండలంలోని నానాపల్లె పాత కడప పరిధిలో సాగుచేసిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి ఎస్ వి సురేష్ కుమార్ రెడ్డి పరిశీలించడం జరిగినది. ఊరిలో బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైడ్ తెగులు ఆశించడం జరిగినది. దీనివలన ఆకు కొనలు తెల్లగా మారడం జరిగినది. దీనినే ఆకు ఎండు తెగులు అని కూడా అంటారు. దీని ఉధృతి తగ్గించుకొనుటకు మరియు వాడకం తగ్గించి పోటాస్ ఎరువును 25 కేజీలు ఎకరమునకు వేయవలెనని రైతులకు తెలియజేయడం జరిగినది. దీని నివారణకు ఎటువంటి పురుగు మందులు, తెగులు మందులు పిచికారి చేయవలసిన అవసరం లేదు. పంట నమోదు తప్పనిసరి పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు ఈ క్రాఫ్ట్ బుకింగ్ చేసుకొనవలెనని పంట నమోదుకు వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఆధార్ నెంబర్ పట్టాదారు పాసుబుక్ వివరాలు సమర్పించి పూర్తిచేసుకునవలెనని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తో పాటు, ఏఈవోలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా



రాఖీ.. శ్రీరామ రక్ష!.

విశాలాంధ్ర-రాజంపేట : రాఖీ సోదరీ, సోదరులకు శ్రీరామరక్ష లాంటి దని డిఆర్ డి ఏ మాజీ అధికారి ఎల్లటూరు శ్రీనివాస రాజు తెలియజేశారు. బుధవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద గల జనసేన పార్టీ కార్యాల యంలో జనసేన వీర మహిళలు ఎల్లటూరు శ్రీనివాసరాజుకు రాఖీ కట్టి శుభాశీస్సులు పొందారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. జనసేన పార్టీ మహిళలను ప్రత్యేకంగా గుర్తించి వారి అభ్యున్నతికి పాటుపడుతుందని తెలియజేశారు. అనంతరం అక్క-చెల్లెళ్ళకు, జనసేన వీర మహిళలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-గాలివీడు: ఓటరు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా డీఆర్వో వైఎస్వీకేజీ ఎల్ సత్యనారాయణ రావు బీఎల్ఓలకు సూచించారు. బుధవారం మండలంలోని గాలివీడు టౌన్,గోరాన్ చెరువు గ్రామ పంచాయతీలోని కుమ్మరపల్లెలో 175,179,184,202 పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాను ఆయన పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు ప్రాంతాల్లో ఓటు ఉన్న, చనిపోయిన వారి పేర్లను తొలగించాలన్నారు.18 ఏళ్లు నిండిన యువతీ యువ కులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి ఓటుకు దరఖాస్తు చేయించాలన్నారు.ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితాలో తప్పొప్పులను పరిశీలించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ బాలాజీ,విఆర్ఏలు, బీఎల్ఓలు,సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ రవికి గిడుగు సత్కార ఆహ్వా నం

విశాలాంధ్ర-పీలేరు: ప్రముఖ వైద్యు లు శ్రీ సాయిలీల నర్సింగ్ హోం నిర్వాహకులు, అవార్డు గ్రహీత డాక్టర్ రవి శంకర్ రెడ్డికి, తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం,తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న తెలుగు భాషా వికాసవారోత్స వాలగాను సత్కార గ్రహీతగా ప్రత్యేకంగా ఆహ్వానం అందినది. విజయ వాడలోని తుమ్మలపలి శ్రేయ కళాక్షేత్రంలో పాల్గొననున్నారు.

ఆలయాలు శాంతికి నిలయాలు

విశాలాంధ్ర-రాజంపేట : ఆలయాలు శాంతికి నిలయా లని వైయస్సార్సీపి నాయకులు తంబెళ్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని రాజీవ్ నగర్ లో రూ 20 లక్షల తన సొంత నిధులతో రామాలయ నిర్మాణానికి బుధ వారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమా న్ని వేద పండితులతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాల వలన ధార్మిక చింతన అలవడుతుందని అన్నారు. ప్రజ లు సుఖశాంతులతో జీవించడానికి ఆలయాలు తోడ్పడ తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన అజంతా రాణి

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని తిమ్మసముద్రం పంచాయతీ లగిశెట్టిపల్లి రామాంజులు కుమార్తె అనూష, చంద్రశేఖర్, వివాహానికి మాజీ జడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ అజంతా రాణిలు నూతన వధూవరుల ను ఆశీర్వదించారు. వీరితో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

గంజాయి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్..

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లె మండలంలోని సిటీఎం రైల్వేస్టేషన్ లో అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి నాలుగున్నర కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి డిఎస్పీ కేశప్ప, సీఐ లు సత్యనారాయణ, మహబూబ్ బాషా తెలిపిన వివరాలు... మదనపల్లి మండలంలోని సిటిఎం రైల్వేస్టేషన్లో బుధవారం నలుగురు వ్యక్తులు గంజాయిని అక్రమంగా వికరిస్తుండగా అందిన సమాచారం మేరకు రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి ఉమాశంకర్, ఉదయ్ కిరణ్, హరినాథ్ లను అదుపులోకి తీసుకుని వారి నుంచి నాలుగు గంటల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో ఒకరైన ప్రకాష్ పరారీలో ఉన్నాడని తెలిపారు. కాగా విశాఖపట్నం జిల్లా మన్యం అడవుల నుంచి గంజాయిని రైల్లో తీసుకొచ్చి మదనపల్లెలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు చెప్పారు. పట్టుబడిన గంజాయి రూ.30 వేలు విలువ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా సిఐ సత్యనారాయణ, మహబూబ్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలన ప్రక్రియను పక్కాగా చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర- సుండుపల్లి/ వీరబల్లి: తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలన ప్రక్రియను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులకు సూచించారు. జనవరి 6 2023 నుంచి ఆగస్టు 22 2023 వరకు తొలగించిన ఓటర్ల జాబితా పునః పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ గిరీష బుధవారం మధ్యాహ్నం వీరబల్లి మండలం పెద్దివీడు గ్రామపం చాయతీ లో వివిధ ఇళ్లను, సుండుపల్లి మండలం లోని వివిధ ఇళ్లను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెద్దివీడు గ్రామపంచాయతీ లో మరణించిన కారణంతో తొలగించిన వివిధ ఓటర్లను స్థానిక గ్రామస్తులతో.... వారు నిజంగా చనిపోయారా లేదా అని అడిగి నిర్ధారించుకున్నారు. ఓటును తొలగించే ధ్రువీకరణ పత్రం మీద వివిధ పార్టీల బిఎల్ఏ ల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఓటు హక్కు ఉందా లేదా అని స్థానిక గ్రామస్తులను అడగగా వారికి అందరికీ ఓటు హక్కు ఉందని కలెక్టర్ గారికి సమాధానం ఇచ్చారు. తదనంతరం వీరబల్లి మండలంలోని పెద్ద హరిజనవాడకు వెళ్లి తొలగించిన ఓట్లను స్వయంగా తనిఖీ చేశారు. శశికళ అనే 22 ఏళ్ల అమ్మాయి చనిపోయిందా లేదా అని గ్రామస్తులను అడగగా వారు ఆ అమ్మాయి చనిపోయిందని కలెక్టర్ గారికి సమాధానం ఇచ్చారు. అలాగే 32 ఏళ్ల సంజీవ్ అనే వ్యక్తి చనిపోయాడా లేదా అని గ్రామస్తులతో అడిగి నిర్ధారించుకున్నారు. అనంతరం పెద్ద హరిజన వాడలోని గ్రామస్తులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇళ్ల పట్టాలు అందరికీ ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకుని లేని వారికి ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఇంటింటికి నీటి సదుపాయం కల్పించే వాటర్ ట్యాంకులకు సంబంధించి సమస్యలను గ్రామస్తులు తెలపగా సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. అనంతరం రెడ్డివారి పల్లికి వెళ్లి తొలగించిన ఓట్లను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి అనే వ్యక్తి చనిపోయాడా లేదా అని అక్కడి గ్రామస్తులతో అడిగి నిర్ధారణ చేసుకున్నారు. అనంతరం సుండుపల్లి మండలంలోని బుర్రల దీన్నేపల్లి లో తొలగించిన ఓట్లను స్వయంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో వీరబల్లి మండలం తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో మల్లీశ్వరి, సుండుపల్లి ఎంపీడీవో రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన లిటిల్ ఫ్లవర్ పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల నందు చదివిన పూర్వ విద్యార్థు లు ఐదు మంది ఎంబీబీఎస్ సీటు సాధించడం చాలా గర్వకారణంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వరావు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించారని అలాగే ఈ ఎంబిబిఎస్ సాధించినందుకు ఇటు పాఠశాలకు అటు తల్లిదండ్రులకు ఎంతో గర్వకాం౯ణం అని ఆయన అన్నారు. ఎంబిబిఎస్ సాధించిన విద్యార్థులు ఎల్.కార్తీక్, ఎన్.వంశీ, కే. కళ్యాణి, ఆర్.విజయనందిని, పి. రేష్మలు ఎంబిబిఎస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా సీటు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి రవి నాయక్, యంయన్ఆర్ నేషనల్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ అశోక్ రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజయభారతి హైస్కూల్‌లో ఉచిత కంటి శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్: సర్వేంద్రియాం నయనం ప్రధానం అనే సూక్తిని నిజం చేసే విధంగా లయన్స్ క్లబ్ అఫ్ మదనపల్లె మరియు ఆలోక్ ఐ విజన్ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 8 మంది ప్రత్యేక కంటి వైద్య నిపుణులు ఆధ్వర్యంలో స్థానిక విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు విద్యార్థులకు కంటి చూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అధ్యక్షతన హైస్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు సహకరంతో జరిగిన కంటి పరీక్షల శిబిరంలో హేమలత అండ్ టీమ్ సుమారు 1300 మంది విద్యార్థులకు దృష్టి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో సుమారు 200 మంది విద్యార్థులను కంటి అద్దాలకు ఎంపిక చేశారు. అలాగే మరో 80 మంది విద్యార్థులకు విజన్ పరీక్షలు నిర్వహణ కోసం లయన్స్ కంటి ఆసుపత్రికి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, హైస్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు, లయన్స్ క్లబ్ పిఆర్ఓ గౌతమ్ రెడ్డి , బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహా రెడ్డి,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,లయన్ అరుణ్,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఐకి చిరు వ్యాపారాస్తురాలి రక్షా బంధన్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు అర్బన్ సీఐ.మోహన్ రెడ్డికీ చిరు వ్యాపారాస్తురాలు మల్లికా రాఖీ కట్టి తన రక్షా బంధన్ చాటుకుంది. పీలేరు ప్రజలను అనునిత్యం 24గంటలు రక్షణగా ఉంటు,మహిళలకు రక్షక కవచంల ఉంటు అన్నలా ఆత్మస్థైరాన్ని ఇస్తున్న పీలేరు అర్బన్ సీఐ.మోహన్ రెడ్డి అన్నయ్య నని మల్లికా కొనియాడారు. ఈ సందర్బంగా పీలేరు సీఐ మాటలాడుతు రాఖీ అంటే రక్షణ అని అర్థం. రక్షా బంధన్ లో రక్ష అంటే రక్షించడం, బంధన్ అంటే సూత్రం అని అర్థం. అందుకే ప్రతి ఒక్క సోదరీమణి తమ సోదరులకు రక్ష సూత్రం(రక్షా బంధన్) కడతారు. తమ సోదరులందరూ ప్రతి ఒక్క పనిలోనూ విజయం సాధించాలని కోరుతూ.. వారు జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటూ ఎర్రని దారాన్ని తయారు చేసి చేతికి కడతారు. అదే సమయంలో వారికి ఏదైనా తీపి పదార్థం తినిపించి, వారి నుదుట వీర తిలకం పెడతారు. అనంతరం హారతి ఇచ్చి వారి క్షేమాన్ని కోరుకుంటారు. సోదరులు సైతం తమ సోదరికి జీవితాంతం ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని వాగ్దానం చేస్తారు. అంతేకాదు వారికి నచ్చిన బహుమతులను సైతం ఇచ్చేస్తారని పేర్కొన్నారు.

నేడు మున్సిపల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర-రాయచోటి: పట్టణంలోని మున్సిపలం కార్యాలయంలో నేడు మున్సిపల్ కార్యాలయ సభా భవనం నందు మున్సిపల్ చైర్మన్ గంగాప్రసాదం అధ్యక్షత న మున్సిపల్ సాధారణ సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో ప్రభుత్వ విప్, శాసనసభ వ్యవహారాల సమన్వయ కర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ లు, గౌరవ కౌన్సిల్ సభ్యులు, గౌరవ కో ఆప్షన్ సభ్యులు,అన్ని శాఖల అధికారులు పాల్గొని పలు అభివృద్ధి కార్యమాలపై చర్చిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని వారు కోరారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు: టీఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర-నందలూరు :: రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు విజయవాడలో ఉన్న గనులు, భూగర్భ డైరెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడానికి, వచ్చిన నన్ను విజయవాడ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి విజయవాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ మాట్లాడు తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు రాజంపేట మండలం మందిరం గ్రామంలో ఉన్న ఇసుక రించెను సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మందిరం ఇసుక రిచ్‌కు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కూడా జై ప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ వారు అక్రమంగా రీచ్ లో హిటాచిలు పెట్టి టిప్పర్లతో ఇసుకను తీసుకెళుంటే చంగల్ రాయుడు అడ్డుకోవడం జరిగిందన్నారు. మందరం ఇసుక రీచ్ పైన విజయవాడలో ఉన్న గనులు భూగర్భ డైరెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడానికి వస్తే నన్ను అక్రమంగా అరెస్టు చేశారని సొంత కూచికట్టుతో విడుదల చేయడం జరిగిందన్నారు. ఇటువంటి అరెస్టులతో ఉద్యమ ఆపలేరని అన్నారు. మన ఇసుక ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఖజానా నింపుకుంటున్నారని రానున్న 2024 ఎన్నికల్లో ఆ డబ్బును ప్రజలకు పంచి మళ్లీ అధికారంలోకి రావాలని ఉన్నారన్నారు. వైకాపా నాయకులు ఎన్ని డబ్బులు పంచినా కూడా ప్రజలు ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే నిర్ణయించుకున్నారని అన్నారు.

ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అజయ్ బాబు

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణంలోని మార్కెట్ పక్కన గల ప్రభుత్వ ఉర్దూ జూని యర్ కళాశాల ప్రిన్సి పాల్‌గా నందవరం అజ య్ బాబు బుధవా రం బాధ్యతలను చేపట్టారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠ శాల కమిటీ చైర్మన్ ఎస్.ఎం.డి కరీం, ముస్లిం మైనారిటీ నాయకులు ముజఫర్ అహ్మద్, ఎస్.జి ఇనాయతుల్లా, రహిమాన్, కళాశాల బోధన, బోధనే తర సిబ్బంది అజయ్ బాబును సాదరంగా ఆహ్వానించి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపల్ అజయ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని విద్యా-బుద్ధు లు నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి కళాశాలను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన: బత్యాల

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి మండల కేంద్రానికి సమీపం లోని తిమ్మ సముద్రం లగిశెట్టిపల్లి రామాంజులు కుమార్తె అనూష, చంద్రశేఖర్, వివా హానికి తెలుగుదేశం పార్టీ నాయకులు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు, మాజీ ఎమ్మెల్యేలు రమేష్ రెడ్డి, ద్వారకనాథరెడ్డి, మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు ప్రసాద్ బాబులు నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. వీరితోపాటు అధ్యక్షులు కల్లే రెడ్డప్ప, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, దామోదర్ నాయుడు, బాల య్య, సుబ్బరామ, టీడీపీ నాయకులు కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నేడు సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 200 రోజుల లోకేష్ గారి యువగళం పాదయాత్రకు సంఘీభావ పాదయాత్రను జయప్రదం చెయ్యాలని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు కోరారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాద యాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న యువగళం పాదయాత్రకు సంఘీభావంగా గురువారం ఉదయం 9గంటలకు రాయచోటి నియోజకవర్గం గాలివీడు టౌన్ నందు మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు, రాయచోటి టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు కలిసి సంఘీభావ పాదయాత్రలో పాల్గొంటారన్నారు.

ప్రజల సంతోషాలే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం మండలం నల్లగుట్ట పల్లె గ్రామంలో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన. జన సంక్షేమమే జగన్ సంకల్పమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. నల్లగుట్టపల్లి పంచాయతీలోని కర్ణపు వాండ్లపల్లి. రామాపురం. బి రాచపల్లి. కొత్తపల్లి. బీసీ కాలనీ. హరిజనవాడ. గ్రామాలలో బుధవారం శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.శ్రీకాంత్ రెడ్డిఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజలును ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలపై ఆరా తీసి వాటి పరిష్కారానికి చొరవచూపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సుఖ సంతోషాలే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి మాజీ ఎంపిపి, మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి,జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, సర్పంచ్ ఆయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి. ఎమ్మార్వో అరవింద్ కిషోర్. జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్ఏవో నాగమణి, హర్టీకల్చర్ అధికారిణి నాగమణి, వైస్ ఎంపిపి లు రవిశంకర్ రెడ్డి (బాబు), బాబు, సర్పంచ్ రామాంజులు, మాజీ సర్పంచ్ మురళీ మోహన్ రెడ్డి,ఎంపిటిసి చిన్న నరసింహులు, మాజీ ఎంపిపి నక్కా నారాయణ,మాజీ ఎంపిటిసి హరినాథరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారెడ్డి, ఆదిరెడ్డి,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శివ శంకర్,సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచులు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి, అంజనేయులు,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, హస్తకళల డైరెక్టర్ హుసేన్, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బా రెడ్డి,మాజీ సర్పంచ్ గడికోట గోపాల్ రెడ్డి, యోగాంజులు రెడ్డి,శ్రీధర్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,డీలర్ రమేష్,సత్యా యాదవ్, నారాయణ రెడ్డి, చలమారెడ్డి,విశ్వనాథ రెడ్డి, రామసుబ్బారెడ్డి, పడిగేల శ్రీనివాసులు, షబ్బీర్, వెంకట రమణ, నరసింహులు, భద్రయ్య,శంకర్ రెడ్డి,కుమ్మరపల్లె అమరనాధ రెడ్డి, రామ్ బసిరెడ్డి , చంద్రయ్య,కృష్ణయ్య, ఆంజనేయులు, బాబు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజుల పొట్టలు కొట్టే నూతన విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-మదనపల్లి: దస్తావేజుల పొట్టలు కొట్టే నూతన విధానాన్ని ప్రభుత్వం ఉప సంహరిం చుకోవాలని దస్తావేజుల రాష్ట్ర ప్రధా న కార్యదర్శి కంగేరి నంద డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల రిజిస్ట్రేషన్ల శాఖలో తీసుకువచ్చిన ప్రైమ్ 2.0 విధానాన్ని రద్దు చేయాలని బుధవారం స్థానిక మదనపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట దస్తావేజురులు పెండౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందా మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రైమ్ నూతన విధానం వలన కక్షదారులే స్వయంగా వెళ్లి రిజిస్ట్రేషన్లు చేసుకునే పద్ధతి వలన రాష్ట్రంలో వేలాది మంది దస్తావేజురులు స్టాంప్ రైడర్లు డి పి టి ఆపరేటర్లు కు ఉపాధ్యాయ అవకాశాలు కోల్పోతారని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో తీసుకు వచ్చి నూతన విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పెన్డౌన్ కార్యక్రమం గురువారం కూడా కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ సంఘం మదనపల్లి అధ్యక్షుడు రఘు గుణశేఖర్ ,రాజేంద్ర బాబు నూర్ మహమ్మద్ తాహిర్ అక్బర్ ఆలీ ఖాన్ వెంకటేష్ పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి వైసిపికే సాధ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి వైసిపికే సాధ్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఓబనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సచివాలయం-2లో ఒ.కొత్తపల్లె, బీసీ కాలనీ, రామాపురంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వచ్చే ఎన్నికలలో జగనన్న రుణం తీర్చుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ తోట శివసాయి,ఎస్ఐ వెంకటేశ్వర్లు, ధనంజయ నాయుడు, సుంకేసుల భాష, కనుపర్తి ఈశ్వరయ్య, ప్రతాప్ రెడ్డి, గ్రామసచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు తదితరులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

చీకటివాండ్ల పల్లెలో తాగునీటి సమస్య

విశాలాంధ్ర- రామాపురం :మండ లంలోని హసనపురం పంచాయతీ చీకటి వాండ్ల పల్లిలో గత కొన్ని నెలలుగా తాగు నీటి సమస్య ఏర్పడిం దని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఏమాత్రం ప్రజలకు నీరు సరిపోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నా రు. గ్రామంలో సుమారు 100 కుటుంబాలు పైగా ప్రజలు జీవిస్తున్నా రని ప్రతి ఇంటికి పశువులు మేకలు గొర్రెలు ఉన్నాయని వాటికి దాహం తీర్చడానికి నీరు అందించలేకపోతున్నాం అని తెలిపారు చేతిపంపులో నీరు పుష్కలంగా ఉన్నాయని అందులో పైపులు బొక్కల పడిపోవడంతో నీరు రావడంలేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో రక్షణ రక్షిత మంచినీటి పథకం ఉన్న నీరు అరకొరగా రావడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చేతి పంపు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. గామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని చేతి పంపు మరమ్మతులు చేస్తే తాగునీరు సక్రమంగా గ్రామానికి అందుతుందని గ్రామస్తులు సుగుణ, రామచంద్రుడు పేర్కొన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా రెండు మూడు రోజుల్లో తయారుచేసి గ్రామానికి నీరు అందిస్తామని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మన్నారు.

బొమ్మన్ చెరువులో పడి రామసముద్రం యువకుడు మృతి

విశాలాంధ్ర -మదనపల్లి: రామ సముద్రం బీసీ కాలనీకి చెందిన వెంకటరమణ కుమారుడు కు రాజేష్(27) మదనపల్లి మండలం బొమ్మన్ చెరువులో ఈతకు వెళ్లి బుధవారం మృతి చెందాడు. రూర ల్ సీఐ సత్యనారాయణ కథనం మేరకు.. రామసముద్రానికి చెందిన రాజేష్ (27) మదనపల్లి మండలం బొమ్మన్ చెరువుకు ఈతకు వెళ్లాడు. ప్రమాద వశాత్తు నీట మునిగి మృతి చెందాడు. స్థానికులు గమనించి మృతదేహాన్ని ఒడ్డుకు తీసేలోపే రాజేష్ చనిపోయాడని గ్రామస్తులు తెలిపారన్నారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పంచినామా అనంతరం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగిందని చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టుకు ప్రభుత్వ భూసేకరణ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండల పరిధిలోని మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టుకు ప్రభుత్వ భూసేకరణ పను లు వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు టి రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ పార్టీ ప్రధాన కార్యాల యంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెరైటీస్ సంస్థ ఏర్పడినప్పటి నుండి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, కార్మికులు జీవనోపాధి పొందుతున్నా రన్నారు. గతంలో సంస్థకు అవసరమైనంత ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కేటాయించడం జరిగిందన్నారు. మంగంపేట గ్రామాలలో ఉన్న బడా రాజకీయ నాయకులు ఆ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని రెవెన్యూ అధికారులకు అనేక పద్ధతులలో ఆశ చూపి బెరైటీస్ సంస్థకు కేటాయించిన భూమిని ఆన్లైన్ చేయించుకొని మరలా అదే భూమిని ఏపీఎండిసి మంగంపేట గ్రామాలను దూర ప్రాంతాలకు తరలించాలని ప్రయత్నించడం తగదన్నారు. రాజకీయ ఒత్తిడిల ద్వారా ప్రభుత్వ భూమిని ఏపిఎండిసికి ఇవ్వడం జరిగిందన్నారు. ఏపిఎండిసి యాజమా న్యం, రెవెన్యూ ఆఫీసర్స్, కార్మికులు అందరూ సమన్వయంతో కష్టపడి ఏపిఎండిసి సంస్థను లాభాల బాటలోకి తీసుకురావడం జరిగిందన్నా రు. ప్రస్తుత పరిస్థితులలో దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న చందంగా మారిందన్నారు. కొంత మంది దపేదారులు, మైన్ కాంట్రాక్టర్లు అందరూ కలిసి సంస్థను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను రోడ్లపాలు చేసే కుటిల ప్రయత్నాలు జరుగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. మన ప్రాంతంలో భారీ పరిశ్రమ ఒక్కటి కూడా లేదన్నారు.ఉన్న ఒకే ఒక ఏపిఎండిసి సంస్థను కాపాడుకోవడానికి అధికారులు గాని, రాజకీయ నాయకులు గాని ప్రయత్నించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకులు ఎపిఎండిసి ని కాపాడుకోవడానికి కృషి చేయాలన్నారు.

సీపీఐ బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సీపీఐ బస్సు యాత్ర సెప్టెంబర్ 8న తిరుపతి లో బహిరంగ సభ ఏర్పాటు జరుగుతుందని అందులో భాగంగా సెప్టెంబర్ 6వ తేదీన రాయచోటి పట్టణంలో జరిగే బస్సు యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఆ మేరకు బుధవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ, జగన్ సర్కార్లను గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లినా మోదీ, జగన్కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. తొమ్మిదేళ్ల మోదీ పాలనలో సామాన్యులకు, రైతులకు, మధ్యతరగతికి, వ్యాపారులకు ఒరిగిందేమీ లేదని, పైగా దేశంలో పేదరికం పెరిగిందని , ఆకాశాన్నంటిన నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ నాయక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదీర్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిటిడి ఆధ్వర్యంలో ఆలయంలో రాఖీపౌర్ణమి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటిలోని ఎన్ జి ఓ కాలనీ సమీపంలోని శ్రీ శివరామాలయం లో శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా గురువారం రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.మాస్టర్ భజన గురువు తుమ్మల హరినాథ్ సౌజన్యలో రాఖీ పండుగ విశిష్టత, రక్షాబంధన్, పండుగ పూజా విధానము వివరించడం తో పాటు ,భారతదేశ ములో హిందువులు భక్తి భావంతో ఈ పండుగను, శ్రద్ధతో జరుపుకోవాలని భక్తులకు తెలియ చేయడం జరిగింది. అన్నాచెల్లెళ్ల అనుబంధం, విద్యార్థినులు ఒకరికొకరు రాఖీ రక్ష్యా కట్టుకోవడం వల్ల కలిగే ఉపయోగం, ఒకరికొకరు రాఖీ కట్టే అలవాటు చేసుకోవాలని తెలిపారు. నీకు నేను నాకు నీవు నేను నీవు మనందరం ఈ దేశానికి రక్ష్య అని విద్యార్థినిలకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా భజన బృందం సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. ఈ సందర్భముగా ఆలయ చైర్మన్ వీర నాగయ్య, తీర్థ ప్రసాదాలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో రిటైర్ టీచర్ భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, వసంతరాయులు, రామంజనేయులు, రెడ్డెమ్మ, ఆదెమ్మ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా టిడిపి మేనిఫెస్టోలు కాంగ్రెస్ మేనిఫెస్టోకు సరికావు:తులసిరెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: వైకాపా టిడిపి మేనిఫెస్టోలు కాంగ్రెస్ మేనిఫెస్టోకు ఏమాత్రం సరికావని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాలు కార్యక్రమం అమలవుతాయని అన్నారు. అలాగే రాష్ట్రంలో రైతన్నలు వ్యవసాయం గిట్టుబాటు కాక అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో రైతులు ఆత్మహత్యల మూడో స్థానంలో ,కౌలు రైతులు ఆత్మహత్యలు రెండో స్థానంలో ఉందని ఆయన అన్నారు. అప్పుల ఊబి నుండి బయట పడాలంటే 6 లక్షల రూపాయలు వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేయడం జరుగుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర బేరల్ 140 డాలర్లు ఉన్నప్పుడు కూడా దేశంలో వంటగ్యాస్ సిలిండర్ ధర 420 రూపాయలకే సరఫరా చేయడం జరిగింది అన్నారు .అయితే ప్రస్తుతం ముడిచమురు ధర గణనీయంగా తగ్గినప్పటికీ వంట గ్యాస్ సిలిండర్ ధర 1200 రూపాయలకు పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయబడుతుందన్నారు.అలాగే ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6000 రూపాయలు, ఐదు సంవత్సరాలకు మూడు లక్షల అరవై వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. రాష్ట్రంలో సంజీవని లాంటి ప్రత్యేక హోదా అమలు చేయడం జరుగుతుందని దీనివల్ల కేంద్రం పన్నుల్లో రాష్ట్రానికి రాయితీ లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా కోడూరు నియోజకవర్గం కన్వీనర్ ఎస్ అల్లా బకస్ సీఎల్పీ మాట్లాడుతూ వైకాపా టిడిపి పార్టీలు మేనిఫెస్టోలో అమల్లో అదనపు ఆర్థిక భారం రాష్ట్ర ప్రభుత్వం మోయాలి. దీనికోసం అదనపు అప్పులన్న చేయాలి ,లేదంటే పన్నుల భారంతో ప్రజలపై బాదుడు బాదాలి అని విమర్శించారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎండి గౌస్ ,చెన్న కృష్ణ ,ఫరూక్ ,వెంకటేష్, ఖదీర్, ఖాదర్బాషా ,అమీర్, ఉత్తన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అన్నా, చెల్లెల అనుబంధానికి ప్రతి రూపం రక్షాబంధన్: శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతి రూపం రక్షా బంధన్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా రామాపురంలో శ్రీకాంత్ రెడ్డి ని మహిళలు కలిసి నుదుటన బొట్టుపెట్టి , రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. జగనన్నే ఈ రాష్ట్రానికి రక్ష అని మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మమతానురాగాలకు, ప్రేమానురాగాలకు ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందన్నారు. సంస్కృతి, సాంప్రదాయ విలువలకు, పవిత్రతకు, సోదర ప్రేమ పటిష్టతకు నిదర్శనంగా, విజయానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. మహిళల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దిశ చట్టం మహిళలకు రక్షణ కవచంగా ఉందన్నారు.మహిళకు అన్ని రంగాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత జగన్ ప్రభుత్వందే నన్నారు. రాఖీ పండుగ ప్రజల జీవితాలలో సుఖశాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు,మహిళలకు శ్రీకాంత్ రెడ్డి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

మన రాయచోటి వాసికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం గర్వకారణం

- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆంజనేయులుని సత్కరించిన సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం మాసాపేట ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఆంజనేయులు గారికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం గర్వకారణం,హర్షణీయమని మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. బుధవారం సాయంత్రం అవార్డు గ్రహీత ఆంజనేయులు నివాసానికి వెళ్లి ఆంజనేయులు గారి దంపతులకు గజమాల వేసి దుస్సాలువతో సత్కరించినారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ 32 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఆంజనేయులు గారు వినూత్న రీతిలో విద్యాబోధన, ఆహ్లాదకర వాతావరణంలో పాఠాలు నేర్పించడం,సొంత డబ్బులు వ్యయం చేసి పాఠశాలలో ల్యాబ్ ఏర్పాటు చేసి విద్యార్థులు కు పాఠాలను బోధించడం, మట్టితో పర్యావరణ అనుకూల వస్తువులును విద్యార్థుల చేత చేయించడం అభినందనీయం, ఆదర్శ నీయమన్నారు. రాయచోటిని విద్యారంగంలో తీర్చిదిద్దడానికి ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు ఎంతో అవసరమన్నారు.ఇదే స్ఫూర్తితో విద్యార్థులుకు విద్యార్థులును ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ప్రసాద్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బయ్య నాయుడు, రాజేంద్ర నాయుడు, లాయర్ సతీష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా నందవరం అజయ్ బాబు

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణంలోని మార్కెట్ పక్కన గల ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా నందవరం అజయ్ బాబు బుధవారం బాధ్యతలను చేపట్టారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్.ఎం.డి కరీం, ముస్లిం మైనారిటీ నాయకులు ముజఫర్ అహ్మద్, ఎస్.జి ఇనాయతుల్లా, రహిమాన్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది అజయ్ బాబు ను సాదరంగా ఆహ్వానించి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అజయ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని విద్యా-బుద్ధులు నేర్చుకోవాలని అన్నారు. కళాశాల అధ్యాపక బృందం సమిష్టిగా ఐకమత్యంతో కృషి చేసి ఈ ఏడాది సార్వత్రిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి కళాశాలను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు.

చిన్నారులను తప్పక బడిలో చేర్పించాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: 5-18 ఏళ్ల మధ్య వయసు ఉన్న చిన్నారులను తప్పక బడిలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పై మండల స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ పరిధిలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వే 100 శాతం పూర్తి చేయాలన్నారు. 5 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు ఉన్న చిన్నారులను ఖచ్చితంగా బడిలో చేరేలా చూడాలని, ఇందుకోసం మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బడి బయట ఎవరు ఉండకూడదనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని ఇందులో భాగంగా పాఠశాలల్లో తొమ్మిది రకాల మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసిందన్నారు. విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్, షూస్, బ్యాగు, బెల్ట్, తదితర వాటిని అందజేయడం జరిగిందన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి పథకాలు అమలు చేసిందన్నారు. 10వ తరగతి, ఇంటర్ లో ఫెయిల్ అయిన విద్యార్థులను మరల తిరిగి పాఠశాలల్లో, కళాశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీరికి అమ్మ ఒడి పథకం వస్తుందనే విషయాన్ని తెలియచేయాలని, ఒక వేళ వారు చేరకపోతే ఓపెన్ స్కూల్ లోనైనా చేర్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎంఈఓలు పూర్తి స్థాయిలో వాలంటీర్లను సమన్వయం చేసుకొని వంద శాతం గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పూర్తి చేయాలన్నారు. ఎంఈఓలు వారి పరిధిలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఔట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ కృష్ణయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, మండల స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బిజెపి పార్టీని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ద్రోహం చేసిన టిడిపి, వైఎస్ఆర్సిపి - బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.నాలుగు రోజుల పర్యటన నిమిత్తం కలికిరికి విచ్చేసిన సందర్భంగా బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీలో చేరిన తర్వాత మొదటిసారిగా కలికిరికి విచ్చేసిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు నుంచి అపూర్వ స్వాగతం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి క్షేత్రస్థాయిలో ఎలా బలోపేతం చేయాలో నాయకులు కార్యకర్తలు చర్చించి ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నామని, మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు, సంక్షేమం (సత్యసాద్ సత్య వికాస్) మారుమూల గ్రామాల్లోని ప్రజలకు చేరవేసి వారిని ఒక తాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ, హోం మంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో దేశంలో బిజెపి పార్టీ ఎంతో అభివృద్ధి చెందుతున్నదని 2014 లో 252 సీట్లు సాధిస్తే 2019లో 353 సీట్లు సాధించి 45.2% శాతం ఓట్లు సాధించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కేంద్రం నుండి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమై తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఎక్కువగా వచ్చే విధంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ద్రోహం చేసిన టిడిపి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర విభజన అనంతరం మొదట అధికారం లోకి వచ్చిన టిడిపి, ప్రస్తుతం అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు ద్రోహం చేశాయని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. సమైక్యాంధ్ర చివరి ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్న సమయంలో చిత్తూరు జిల్లా లో త్రాగునీటి కొరకు కండలేరు ప్రాజెక్టు నుండి హంద్రీనీవా ద్వారా జిల్లాకు నీరు అందించడానికి 7,400 కోట్లు కేటాయించి మొదటి విడుదల 6 వేల కోట్లు మంజూరు చేసి, తక్షణమే 3400 కోట్లు రిలీజ్ చేయడం జరిగిందని తర్వాత వచ్చిన నారా చంద్రబాబు నాయుడు ఆ పథకంను మూలనపడేసారని, అయితే అప్పుడు ప్రతిపక్షం లో ఉన్న వైసీపీ కూడా దాన్ని ప్రశ్నించలేదని తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ కూడా ఆ కండలేరు ప్రాజెక్టును పట్టించుకోలేదని విమర్శించారు. ఆ ప్రాజెక్టు పూర్తి అయ్యి ఉంటే 6.61 టీఎంసీ నీరు జిల్లాలో తాగునీటికి 1.61 టిఎంసి నీరు పరిశ్రమలకు కేటాయించడం జరిగేదని తద్వారా 50 సంవత్సరాలు వరకు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా ఉండేదని, అంతేకాకుండా నిమ్స్ కొరకు పదివేల ఎకరాలు భూమిని సేకరించి ఇండస్ట్రియల్ పార్కుకు ఏర్పాటు చేయడానికి పార్లమెంటులో ఆమోదం తెప్పిస్తే దాన్ని మార్చడానికి చంద్రబాబు ప్రయత్నం చేశాడని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా పట్టించుకోలేదని విమర్శించారు. నియోజకవర్గంలో పారిశ్రామిక జోన్ ఏర్పాటయింటే 30 వేల ఉద్యోగాలు వచ్చేవని, 30000 కోట్లు పెట్టుబడులు కూడా వచ్చి అభివృద్ధి పనులు తో యువతకు ఉపాధి దొరికి పీలేరు నియోజకవర్గంలో శాశ్వత పరిష్కారం లభించేదని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలోనూ, సమస్యలు పరిష్కారానికి శాశ్వత ప్రణాళికలు చేయడంలో రెండు పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి అని, వచ్చే 2024 పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని బలపరిచి కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువస్తే నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని దీనికి ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేంద్ర కుమార్ రెడ్డి, మండల కార్యదర్శి నరేష్, రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ శివ గంగిరెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు పురుషోత్తం లు పాల్గొన్నారు.

భవిష్యత్‌కు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో ప్రధాని అంశాలైన ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా నెలకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు. తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి 18000. నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు సంవత్సరానికి మూడు సిలిండర్లు మొదలగు హామీలను నెరవేర్చుటకు ప్రజల్లో నమ్మకం కల్పించేందుకు ముందస్తులో భాగంగా బాండ్ల రూపంలో భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం సెప్టెంబర్ నెల 1వ తేదీన 45 రోజులు వరకు కడప గడపకు కార్యక్రమం నిర్వహించాలని పార్టీ నాయకులకు తెలుపుతూ టిడిపి జిల్లా కార్యాలయంలో కడప అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వివిఎస్ అమీర్ బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మే నెలలో రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడు మినీ ఎన్నికల మేనిఫెస్టో అమలు భవిష్యత్తు గ్యారెంటీ విధానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా కృషి చేయాలని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని రాష్ట్ర ప్రజలు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యకర్తకు న్యాయం కల్పించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని వైయస్సార్ ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అందుకు నిదర్శనం నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని అన్నారు. అనంతరం భవిష్యత్తు గ్యారెంటనే కార్యక్రమం చంద్రబాబు నాయుడు సంతకంతో కూడిన బాండ్లను రాష్ట్ర నిర్వాహ కార్యదర్శి హరిప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, నబికోటి శ్రీనివాసులు, వరప్రసాద్, బలిజ సంఘం నాయకులు నాగరాజు, వెంకటసుబ్బారెడ్డి, డివిజన్ ఇంచార్జీల్లు భరత్ కుమార్, కొండసుబ్బయ్య, జనార్దన్ రెడ్డి, ఆరిఫ్, స్వర్ణలత, నిర్మల దస్తగిరి, చెన్నయ్య, నక్కల శివరాం, బండి జయశేఖర్, కొమ్మలపాటి సుబ్బరాయుడు, కిరణ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీపీపీలో భద్రత కరువు

ప్రత్యేక బలగాలు ఉన్నా ఆగని చోరీలు-స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్‌పై విమర్శలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడికి సమీపంలోని రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్టీపీపీ) భద్రతా వైఫల్యం స్పష్టంగా గోచరిస్తున్నప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించకపోవడం విమర్శలకు దారితీస్తోంది. తాజాగా గత సోమవారం రాత్రి ఆర్టీపీపీ వీవీ రెడ్డినగర్ కాలనీలోని సి33 క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) ఎం.శ్రీనివాసులు ఇంటిలో 18 తులాల బంగారం అపహరణకు గురికావడంతో కాలనీవాసులు ఉలిక్కిపడ్డారు. తరచూ నివాస గృహాలలో దొంగతనాలు కొనసాగుతుండడంపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో సుమారు రూ.50లక్షల మేర నగదు చోరీకి గురైన ఘటనను మరువకముందే పరిశ్రమ ఉన్నతాధికారి ఇంట్లో తాజాగా 18 తులాల బంగారాన్ని అపహరించుకు వెళ్లడం జరిగింది. దీనికి తోడు ఇటీవల పరిశ్రమలోనే ఓ హత్యాఘటన కూడా చోటుచేసుకుంది. ఇవే కాకుండా పరిశ్రమలోని కేబుల్ వైర్లు, యంత్రాల విడిపరికరాల తుక్కు ఇనుము వంటివి కూడా చోరీకి గురవుతుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆర్టీపీపీ భద్రతపై తీవ్ర చర్చ ఊపందుకుంది. నిజానికి ఏ పరిశ్రమలో కూడా లేని తరహాలో ఆర్టీపీపీకి ఎస్పీఎఫ్ బలగాలతో భద్రతా సౌకర్యం ఉంది. పరిశ్రమలోనే వీవీరెడ్డి నగర్ పేరిట ఉద్యోగులు, కార్మికుల సౌకర్యార్థం గృహ సముదాయాలు (క్వార్టర్స్) ఉన్నాయి. సామాన్య ప్రజలు ఎవరైనా పనిమీద లోనికి వెళ్లాలంటే ప్రధాన ద్వారం వద్ద ఎస్పీఎఫ్ సిబ్బంది, అధికారులు వివిధ యక్ష ప్రశ్నలు సంధిస్తారు. సదరు సందర్శకులు కాలనీలో ఉన్న తమ బంధువుల వివరాలు చెబితే వారికి ఫోన్లు చేసి పలు రకాల వివరాలు ఆరా తీస్తారు. ఇలాంటి పరిస్థితుల మధ్య కాలనీలో నిత్యకృత్యంగా కొనసాగుతున్న దొంగతనాలు ఎలా సాధ్యమవుతున్నాయన్న అంతు చిక్కని రహస్యంగా మిగిలిపోతోంది. ఆర్టీపీపీ ప్రధాన రహదారికి అతి సమీపంలోనే కలమల్ల పోలీసుస్టేషన్ ఉన్నప్పటికీ ఘటన జరిగిన పిదప మాత్రమే వీరి జోక్యం ప్రారంభమవుతుంది. ఆ నేపథ్యంలోనే గత మంగళవారం 18 తులాల బంగారం దోపిడీపై కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్, కలమల్ల ఎస్ఐ సంజీవరెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు. కాలనీలోని ఉద్యోగులు ఎవరైనా తమ ఇళ్లకు తాళం వేసి బయటి ప్రాంతాలకు వెళ్లడం జరిగినప్పుడు మాత్రమే చోరీ ఘటనలు జరుగుతున్నాయి. దీనిని బట్టి పరిశ్రమలో ఇంటి దొంగలు ఉండవచ్చన్న బలమైన అభిప్రాయం ప్రచారం జరుగుతోంది. గతంలో పరిశ్రమకు చెందిన కేబుల్ వైర్లు చోరీ ఘటన బయటికి పొక్కనీయకుండా రాజకీయ నేతల జోక్యంతో తొక్కి పెట్టిన సందర్భాన్ని కూడా పలువురు గుర్తుచేస్తున్నారు. ఈ విషయం ఎస్పీఎఫ్ సిబ్బందికి, అధికారులకు తెలియంది కాదు. అన్నింటికన్నా ముఖ్యమైన అంశం ఏమిటంటే బయటి వ్యక్తులు లోనికి వెళ్లే ఆస్కారం లేనప్పుడు దొంగతనాలు ఎలా జరుగుతున్నాయన్న ప్రశ్న ఉదయిస్తోంది. తొలుత ఈ అంశంపైనే ఎస్పీఎఫ్ ఉన్నతాధికారులు ప్రధానంగా దృష్టి సారిస్తే అటు కాలనీలోను, ఇటు పరిశ్రమలో దోపిడీ ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. మరి ఆ దిశగా ఎస్పీఎఫ్ అధికారులు చర్యలకు ఉపక్రమిస్తారో లేదో వేచిచూడాలి.

సైలెన్సర్లను నిరోధించాలి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా ఎస్పీఆదేశాలతో రాయచోటి సబ్ డివిజన్ డిఎస్పి, రాయచోటి అర్బన్ సిఐ ఉత్తర్వుల మేరకు ద్విచక్ర వాహనాలకు గల మాడిఫైడ్ సైలెన్సర్ల వల్ల వచ్చే అధిక శబ్దంతో ప్రజలు అసౌకర్యం కలిగి ఇబ్బంది పడే అవకాశం ఉన్నందున వాటిని నిరోధించాలని ట్రాఫికస సీఐ మహమ్మదసరఫీ పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలో రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ బైక్ మరియు ఇతర బైక్ లకు అమర్చి ఉండే మాడిఫైడ్ సైలెన్సర్ లపై పలుమార్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధిక శబ్దం వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్ లు గల రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ బైక్ లను గుర్తించి మాడిఫైడ్ సైలెన్సర్లను తీపించి జరిమానాలు విధించారు. ఈ మాడిఫైడ్ సైలెన్సర్ లను వాడే మోటర్ బైక్లు, ఇతర వాహనదారులు గమనించి, అధిక శబ్దం వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్లు వాడకుండా, ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా ఉండాలని లేనిచో రాయచోటి ట్రాఫిక్ పోలీస్ వారు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది.

యువగళం పాదయాత్రకు నేటితో 200 రోజులు పూర్తి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నారా లోకేష్ యువగళం పాదయాత్ర పాదయాత్ర నేటికీ 200 రోజులు పూర్తయిందని నారా లోకేష్ యువగళం పాదయాత్రను లక్షలాది మంది ప్రజలు లోకేష్ పాదయాత్రకు మంగళ హారతులు పడుతూ బ్రహ్మరథం పలుకుతున్నారని ప్రజల నుండి రాష్ట్ర చరిత్రలో ఏ నాయకునికి ఇంత ప్రజాదరణ లేదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు అన్నారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నబికోటి శ్రీనివాసులతో ఆమూరి బాలదాసు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారా లోకేష్ అసమర్థుడు చేతగాడు పప్పు గాడని వ్యక్తిగత జీవితంపై వైసిపి మాజీ మంత్రులు పేర్నినాని, కొడాలి నాని, ప్రస్తుత మంత్రి ఆర్కే రోజాలు మూర్ఖత్వం అజ్ఞానంతో మాట్లాడారని లోకేష్ యువగళం పాదయాత్రలో నేటికీ 70 లక్షల మంది ప్రజలు లోకేష్ నాయకత్వాన్ని సమర్థిస్తూ ఆయనకు బ్రహ్మరథం పలకడం రాష్ట్ర చరిత్రలో ఏ నాయకునికి లేదని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి గతంలో పాదయాత్రలో అనేకమైన ప్రజలకు హామీలు చేసి ప్రజలను మోసగించి ప్రభుత్వంలోకి వచ్చారని ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలను పూర్తిగా మోసం చేశారని లోకేష్ పాదయాత్ర ద్వారా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని లోకేష్ పాదయాత్రలో ప్రజాదరణను చూసి వైసీపీకి వణుకు పుడుతూ ఉందని చంద్రబాబు నాయుడు పరిపాలన రాష్ట్రానికి అవసరంగా ప్రజలు భావిస్తున్నారని నారా లోకేష్ సమర్థవంతమైన నాయకుడిగా రాష్ట్ర సంక్షేమానికి పాటుపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నబికోట శ్రీనివాసులు, క్రిష్టియన్ సెల్ అధికార ప్రతినిధి వరప్రసాద్, 46వ డివిజన్ ఇంచార్జి భరత్ కుమార్, 39 డివిజన్ ఇంచార్జ్ ఆరిఫ్ పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి వైసిపికే సాధ్యం :ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి వైసిపికే సాధ్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు.బుధవారం ఓబనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సచివాలయం-2లో ఓ.కొత్తపల్లె, బీసీ కాలనీ, రామాపురంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జగనన్న ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. వచ్చే ఎన్నికలలో జగనన్న రుణం తీర్చుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ తోట శివసాయి,ఎస్ఐ వెంకటేశ్వర్లు, ధనంజయ నాయుడు, సుంకేసుల భాష, కనుపర్తి ఈశ్వరయ్య, ప్రతాప్ రెడ్డి, గ్రామసచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు తదితరులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆలయాలు శాంతికి నిలయాలు

విశాలాంధ్ర-రాజంపేట : ఆలయాలు శాంతికి నిలయాలని వైయస్సార్సీపి నాయకులు తంబెళ్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని రాజీవ్ నగర్ లో రూ 20 లక్షల తన సొంత నిధులతో రామాలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వేద పండితులతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాల వలన ధార్మిక చింతన అలవడుతుందని అన్నారు. ప్రజలు సుఖశాంతులతో జీవించడానికి ఆలయాలు తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాఖీ.. శ్రీరామ రక్ష!.

ఎల్లటూరు శ్రీనివాసరాజు

విశాలాంధ్ర-రాజంపేట : రాఖీ సోదరీ, సోదరులకు శ్రీరామరక్ష లాంటిదని డిఆర్ డి ఏ మాజీ అధికారి ఎల్లటూరు శ్రీనివాస రాజు తెలియజేశారు. బుధవారం రాఖీ పౌర్ణమి ని పురస్కరించుకుని పట్టణ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన వీర మహిళలు ఎల్లటూరు శ్రీనివాసరాజుకు రాఖీ కట్టి శుభాశీస్సులు పొందారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. జనసేన పార్టీ మహిళలను ప్రత్యేకంగా గుర్తించి వారి అభ్యున్నతికి పాటుపడుతుందని తెలియజేశారు. అనంతరం అక్క-చెల్లెళ్ళకు, జనసేన వీర మహిళలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.